

"పదకవితా పితామహుడి" గా, "సంకీర్తనాచార్యుడి" గా పేరు పొందిన శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు తెలుగు సాహిత్యానికి, తెలుగు భాషకు, తెలుగు ప్రజలకు దక్కిన గొప్ప వరం. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని తన సంకీర్తనా పుష్పాలతొ అర్చించిన ధన్యజీవి అన్నమయ్య.

ఆంధ్రప్రదెశ్, కడప జిల్లా, తాళ్ళపాక గ్రామంలొ, క్రీ.శ. **1408** సం. వైశాఖ మాసంలొ, నారాయణ సూరి, లక్కమాంబ దంపతులకు అన్నమయ్య జన్మించెను. అన్నమయ్య తన పదహారవ ఏట వేంకటేశ్వరుని అనుభూతి చెందెను. ఆనాటినుండి అన్నమయ్య తన జీవితపర్యంతము వేంకటేశ్వరునిపై ముప్పదిరెండు వేల కీర్తనలు రచించెను. తిరుమలమ్మ, అక్కలమ్మలను వివాహమాడెను. అన్నమయ్య కీర్తనలను మెచ్చిన పెనుగొండ రాజు సాళువ నరసింహుడు, తనపై కూడ కీర్తనలను కూర్చమని కోరెను. "భగవంతుని కీర్తించిన నాలుక మానవులను కీర్తించదని" బదులిడెను అన్నమయ్య.

అన్నమయ్య పెద్ద కుమారుడైన పెద తిరుమలరాయుని కాలమున అన్నమయ్య రచనలు రాగిరేకులపై లిఖింపబడి, తిరుమల దేవాలయములో సంకీర్తన భండారమునందు భద్రపరుపబడినవి. అన్నమయ్య రచనలు ప్రధానముగా "ఆధ్యాత్మసంకీర్తనలు", శృంగారసంకీర్తన" లని విభజింపబడినవి. సంస్కృతములో "వేంకటాచలమహత్మ్యము", "సంకీర్తన లక్షణము" రచించెను.

ఆంధ్ర దేశమున, ప్రతి తల్లి తన బిడ్డకి, పరవశించి పాడే లాలిపాట అన్నమయ్య "జో అచ్యుతానంద జో జో ముకుందా" ఎంతో ప్రసిద్ధి చెందినది. అన్నమయ్య తన జీవితమంతా శ్రి వేంకటేశ్వరుని తన కీర్తనలతో అర్చించి క్రీ.శ. **1503** సం.లో స్వామివారి సన్నిధి చేరెను.

ఆదిలక్ష్మి నైషధం